## దొడ్డమనసు

* రుణం తీర్చుకున్న ప్రవాసాంధ్రులు
* అలరించి ముగిసిన అటా వేడుకలు

న్యూస్‌టుడే, నెల్లూరు సిటీ

ఎన్నో కష్టనష్టాలకోర్చి అసౌకర్యాల నడుమ ఉన్నత చదువులు చదువుకున్నారు. అవకాశాలను వెదుక్కుంటూ ఖండాంతరాలను దాటి వెళ్లారు. అక్కడ రేయనక, పగలనక శ్రమించి ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారు. గతాన్ని మరవక, తాము పడ్డ అవస్థలు ముందుతరాలు పడకుండా ఉండాలన్న సహృదయంతో స్పందించారు. తాము చదువుకున్న పాఠశాలల, గ్రామాల అభివృద్ధికి లక్షలాది రూపాయలను విరాళాలుగా ప్రకటించారు. వారే ప్రవాసాంధ్రులు. నెల్లూరులో శని, ఆదివారాల్లో ముగిసిన 'అటా' వేడుకల్లో పాల్గొన్న వీరు తమ పెద్దమన సుతో సింహపురీయుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

నెల్లూరులో రెండురోజుల పాటు వినూత్నంగా సాగిన అమెరికా తెలుగు సంఘం (అటా) ఉత్సవాలు ఆది వారం రాత్రి ముగిశాయి. ఉదయం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ రవిచంద్ర ప్రవా సాంధ్రులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధనరెడ్డి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కెనడాలో స్టాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడిన పోలవరపు వెంకట సుబ్బా నాయుడు తాను చదువుకున్న ఏఎస్‌పేట మండలం సి.బి.వరం పాఠశా లకు రూ.4 లక్షలు విరాళంగా ప్రకటించి చెక్కును మంత్రి చేతుల మీదుగా కలెక్టర్‌కు అందజేశారు. రాత్రి పురమందిరంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో పలువురు ప్రవాసాంధ్రులు ప్రసంగించి భారీగా విరాళాలు ప్రకటించారు. 'అటా' కార్యదర్శి డాక్టర్ హరనాథ్ క్యాన్సర్ ఆస్పత్రి అభివృద్ధికి రూ.10 లక్షలు ఇస్తామని ప్రక టించారు. ఏటా జిల్లా అభివృద్ధికి రూ.10 కోట్లు ఇస్తామని వెల్లడించారు.

### ఆరోగ్యం , విద్యకు అధిక ప్రాధాన్యం

అటా అధ్యక్షుడు గవ్వా చంద్రారెడ్డి మాట్లాడుతూ 'గ్రామాన్ని సాకు కోండి.. జన్మభూమి రుణం తీర్చుకోండి' నినాదంతో చేపట్టనున్న గ్రామాభివృద్ధిలో ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యమిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ చేప ట్టిన ప్రజ్వలిక మహత్తర కార్యక్రమమని, దీనికి అటా తరపున రూ.10 వేల డాలర్లు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో ప్రతిభ కనబర్చిన పది మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తామన్నారు. ఈ వేడుకల సంధానకర్త సన్నారెడ్డి రవిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరీయులు ఇచ్చిన ఆతిథ్యానికి పులకించిన ప్రవాసాంధ్రులు జిల్లాపై విరాళాల జల్లు కురిపించారన్నారు. ప్రవాసాంధ్రుడు దోనిపర్తి వెంకయ్య మాట్లాడుతూ 'తాను 40 ఏళ్ల కిందటే అమెరికాలో స్థిరపడ్డానని, అప్పుడు కేవలం 25 కుటుంబాలు అమెరికాలో ఉండేవన్నారు. వారందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి సేవాకార్యక్రమాలు జరిపినట్లు చెప్పారు. అందులో భాగంగా బుచ్చిరెడ్డిపాళెంలో రూ.3.5 కోట్ల వ్యయంతో డిగ్రీ, బీఈడీ, ఇంజినీరింగ్ కళాశాలలను లాభాపేక్ష లేకుండా నిర్మించి నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.

### వచ్చే ఏడాది పినాకినీ ఉత్సవాలు: ఆనం

వచ్చే ఏడాది జిల్లాలో పినాకినీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి రామనారాయణరెడ్డి ప్రకటించారు.

వచ్చే ఏడాదిలో నెల్లూరు కలెక్టరేట్ ఏర్పడి 200 ఏళ్లు పూర్తవుతుందని, పినాకినీ ఉత్సవాలతో కలిపి వీటిని జరుపుతామన్నారు. ప్రవాసాంధ్రులు పెద్దమనసుతో స్పందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పదివేల మంది వృద్ధకళాకారుల పింఛను దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఏడాది న్యూజెర్సీలో జరిగే ఆటా వేడుకలకు నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఆధ్వర్యాన ఓ బృందాన్ని పంపుతామని తెలిపారు. కలెక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ ఈ వేడుకల ద్వారా తమ ఉద్దేశం నెర వేరిందన్నారు. ప్రాచీన కళలను ప్రోత్సహించాలన్న తమ లక్ష్యం రెండురోజులపాటు ఇక్కడ సుమారు 200 మంది కళాకారులు ప్రదర్శనలు ఇవ్వడం, అలాంటి కార్యక్రమాలకు ఓ ఆడిటోరియం నిర్మాణానికి ప్రవాసాం ధ్రులు ముందుకు రావడం ద్వారా నెరవేరిందని చెప్పారు. ఎస్పీ మల్లారెడ్డి మాట్లాడుతూ విదేశాలకు పిల్లలను పంపిన తల్లిదండ్రులు తమకు ఏం చేస్తున్నారని ఆశించకుండా తమ రికి ఏం చేస్తున్నారో ఆలోచించాలని కోరారు. విద్యుత్తు సౌకర్యం లేని మారుమూల గ్రామమైన తన సొంతరి నుంచి అయిదుగురు విదేశాల్లో స్థిర పడ్డారని చెప్పారు. జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ దానం అనేది రక్తంలోనే ఉండాలంటూ తమ దాతృత్వాన్ని చాటిన ప్రవాసాంధ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ఎమ్మెల్సీలు బూదాటి రాధయ్య, దాచూరి రామిరెడ్డి, పలువురు ప్రవాసాంధ్రులు మాట్లాడారు.

**Courtesy Eenadu.**